

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక




సంపుటి: 3 సంచిక: 307 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు ఆదివారం, 30 ఆగస్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 307 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR SUNDAY, 30 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

**- తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ**



**న్యూఢిల్లీ, అగస్టు 29:** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర నదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...

## అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చాం

**సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్**

**మన ఆరోగ్యం ..మన ఫోన్‌లోనే**

**గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే**

**గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్ ద్వారా కనెక్టివిటీ పెంచుతాం**

**గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే అందేలా చేస్తాం**

**అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు**




**పాడేరు ఆగస్టు 29:** ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాం. సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్. మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేది. మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉంది. ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించాం. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వానిది. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్‌టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతాం. గిరిజనుల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం. 3 నెలల్లో ఇక్కడ ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తాం. ఏ వైద్య వరీక్ష అయినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. మిగతా2లో...

## ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

**ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ వర్యటనకు సిద్దం అయ్యారు. రెండు దేశాల విదేశీ వర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

## కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

- భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం "అశ్వత్థ నారాయణ వివాహం"
- అరణ్యారామంలో రావి, వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు



2లో

## నేనే నమ్మకద్రోహినే అయితే జైలులో ఎలా ఉంటా..?



**వైసిపి దుష్ప్రచారాలపై విజయసాయి మండిపాటు**

**అమరావతి, ఆగస్టు 29:** తాను ఏనాడూ నమ్మకద్రోహం పనులు చేయలేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. తనపై నమ్మకద్రోహి అంటూ వైకాపా కోటరీ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. ఈమేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. 'నేను నమ్మకద్రోహినే మిగతా2లో...

## 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

- నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం



2లో

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

- 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'
- క్రీడా దినోత్సవ ముగింపు సభలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**తిరుపతి, ఆగస్టు 29:** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలి పారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పు÷-లలెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, మిగతా2లో...

## వక్ఫ్ సంస్థల పురోగతిపై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష



**అమరావతి, ఆగస్టు 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, వక్ఫ్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ సంస్థల సందర్శనలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ అంశాలు, కొనసాగుతున్న వివిధ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఉన్న వక్ఫ్ సంస్థల సంఖ్య, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు ఇప్పటి వరకు సందర్శించిన సంస్థలు, సందర్శనలకు సంబంధించిన ఆధారాలు, ఇంకా సందర్శి ంచాల్సిన సంస్థలు, వాటిని మిగతా2లో...



## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే ఛాన్స్**

**విశాఖపట్టణం, ఆగస్టు 29:** బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని.. ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల్లో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం మిగతా2లో...

# అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం.. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది' అని సీఎం తెలిపారు. గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు.. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలువగా.. శెభాష్ అన్న ముఖ్యమంత్రి.. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందాలని సూచించారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహించి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. కొండ ప్రాంతాల్లోని వారికి వైద్య సేవల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదనేది తన సంకల్పమని ఉద్ఘాటించారు. దీని కోసమే సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంజీవని కార్యక్రమం రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను పెద్ద ఆస్పత్రికి డ్రోన్ల ద్వారా తరలించి పరీక్ష చేసి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు వైద్యసేవలందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. 104 వాహనాల ద్వారా సంచార వాహనాలు వైద్య పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. గిరిజనులతో పాటు రాష్ట్రంలో ప్రతీ పౌరుడి ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏ కుటుంబమూ పేదరికంలో ఉండకూడదన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్- 3 మేమే తీసుకువచ్చాం. గత పాలకులు నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దానిని రద్దు చేసింది. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలోనే తీసుకువస్తాం. ఐదు సూత్రాలతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు చేశాం. అడవితల్లి బాట పేరుతో రూ.1000 కోట్లతో 900 కిలోమీటర్ల రహదారులు వేశాం. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు, సోలార్ రూఫ్ టాప్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెరిగేలా అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగింది. హోం స్టేల ద్వారా ఆతిథ్యం ఇస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుంది. మన ప్రాంతానికి వచ్చే పరిశ్రమల్లో గిరిజన యువత ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'అత్యవసర వైద్య సేవలను అందించేందుకు జిల్లాలో 150 వాహనాలతో ఎమ్జ్గ÷న్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉంది. కొండ ఎంత దూరంలో ఉన్నా... వైద్యం మీ దగ్గరకు రావాలి. మంచి వైద్యం అందాలి. ప్రతి గిరిజన బిడ్డ అందరిలా ఆరోగ్యంగా ఎదగాలి.. అందుకే సంజీవని తీసుకువచ్చాం. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అదే నిజమైన అభివృద్ధి. గిరిజన ప్రాంతాలకు మంచి వైద్య సేవలు అందేలా రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చ్రర్ కంప్లీషన్ మిషన్ తెస్తున్నాం. సికిల్ సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10,000 పెన్షన్ అందిస్తున్నాం. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలి. అందుకే ఎఎ÷ు మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నాం. ఎఎ÷ు, ఔఇఇ÷ు వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నాం. గిరిజన రైతులు తమ ఉత్పత్తితో ప్రపంచ స్థాయి బ్రాండ్ సృష్టించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వా మ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చిం చనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి.భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించను న్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించ నున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావే శాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభో త్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారస త్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృ తిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

## కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

**మంగళగిరి, ఆగస్టు 29:** ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు అన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి, వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు, సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రావి, వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయ పరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహంభారతీయ సంప్రదా యంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పుట్టినిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు** రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు.

ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు.

# 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

**- నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల**

**- ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం**

**అమరావతి, ఆగస్టు 29:** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఈ నెల 31న జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలించేందుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.4.07 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా పశువుల దాణా, నిత్యావసర నరుకులు, మహిళలకు ప్రత్యేక కిట్లను అందించనుంది. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని 10 గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల వద్ద ఉన్న పశువులకు 30 రోజుల పాటు దాణా అందించనున్నారు. మొత్తం 4,933 పశువులకు దాణా అందించేం దుకు రూ.65.8 లక్షలు కేటాయించారు. ఇందుకోసం మొత్తం 295.98 మెట్రిక్ టన్నుల దాణా అవసరమని అధికారులు అంచనా వేశారు. నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర నరుకులు అందించేందుకు ప్రభుత్వం రూ.2.81 కోట్లు కేటాయించింది. మొత్తం 10,000 మందికి నిత్యావసర నరుకుల కిట్లను అందించనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.2,818గా నిర్ణయించారు. ఈ కిట్‌లో 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో చక్కెర, లీటర్ వంటనూనె, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళాదుంపలు ఉంటాయి. నిర్వాసితులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించే సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా కిట్లను అందించనున్నారు. మొత్తం 6,000 కిట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.1,000గా ఉంటుంది. ఇందులో చీర, గాజులు, పసుపు, కుంకుమ ఉంటాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.60 లక్షలు కేటాయించింది. పశువుల దాణా, నిత్యావసర నరుకుల కిట్లు, మహిళలకు ప్రత్యేక కిట్ల కోసం కలిపి ప్రభుత్వం మొత్తం రూ.4.068 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా తరలించేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నిర్వాసితులకు పరిహారం కింద ప్రభుత్వం రూ.768 కోట్లు అందించినట్లు అధికారులు తెలిపారు.

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసర మైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

## నేనే నమ్మకద్రోహినే అయితే జైలులో ఎలా ఉంటా..?

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకునేవాడిని. సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. నమ్మకస్తుణ్ని అనే కారణంతో ప్రతి ఛార్జిషీట్‌లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నా పేరు చేర్చింది. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే నన్ను 15 నెలలు కారాగారంలో ఉంచారు. నాకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లోనూ ఏ-5గా చేర్చారు. కాకినాడ సీపోర్టు కేసులో ఏ2గా చేర్చారు. సకల శాఖల మంత్రి పేరు మాత్రం ఇంతవరకు ఏ ఛార్జిషీట్‌లోనూ లేదు. ఏ కేసులూ లేకుండా ఎలానో కోటరీ నాయకుడికి తెలిసినంత నాకు తెలియదు. పార్టీ మారేందుకు సిద్ధమైన ఉత్తరాంధ్ర నేతతో కలిసి కోటరీ నాయకుడు కుట్ర పన్నారు. నాపై అసత్యాలు చెప్పి ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి తప్పించారు. జగన్ మెప్పు కోసమే నాస్తికుడిగా చెప్పుకొన్న ఆయన వైకాపాకే కాదు.. రాష్ట్రానికే నమ్మకద్రోహి. నా ఆత్మగౌరవానికి 2020 నుంచి భంగం కలిగించిందెవరు? 2019 ఎన్నికల విజయం తర్వాత సజ్జల ప్రమేయం ఎలా శృతిమించింది? జగన్‌ను ఎవరూ కలవకుండా గోడ కట్టింది సజ్జల కాదా? అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

# వక్ఫ్ సంస్థల పురోగతిపై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. అలాగే, వివిధ విభాగాల పనితీరు, సమస్యలు, సవాళ్లు, పెండింగ్ అంశాలపై సంబంధిత విభాగాధి పతులతో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు.వక్ఫ్ ఆస్తుల క్షేత్రస్థాయి సమాచార సేకరణ, రికార్డుల ధృవీకరణ, డిజిటలైజేషన్ కోసం రూపొందించిన "ప్రాజెక్ట్ అమానహ్" పై చైర్మన్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతి వక్ఫ్ ఆస్తికి ప్రత్యేక ఐడీ కేటాయించి, ఆస్తి వివరాలు, భౌతిక స్థితి, ఫోటోలు, ఆక్రమణలు, న్యాయపరమైన అంశాలు, రికార్డుల వ్యత్యాసాలు తదితర సమాచారాన్ని ఆధారాలతో సేకరించి, ధృవీకరించిన డిజిటల్ రికార్డుగా రూపొందించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ముందు 7 రోజుల పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించనున్నారు. ఇందులో ఫీల్డ్ డేటా సేకరణ, ఫారమ్ వినియోగం, డేటా నాణ్యత, రిస్క్ గుర్తింపు, యాక్షన్ ట్రాకింగ్, జిల్లా స్థాయి డ్యాష్‌బోర్డ్ వంటి అంశాలను పరీక్షించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. అప్పగించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని చైర్మన్ సిబ్బందికి సూచించారు. ప్రతి విభాగం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ యాఖూబ్ ఖాజీ, డీఈఈ అబ్దుల్ ఖాదర్, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, సెక్షన్ హెడ్‌లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నేడు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చని అంచ నా వేశారు. బంగాళాఖాతంలో సంభవిస్తున్న వాతావరణ మార్పుల కారణంగా వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, సెప్టెంబర్ 2 వరకు ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో సైతం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రానున్న 24 గంటల్లో హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అప్పుడప్పుడు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొన్నది. వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులు హెచ్చరించారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక
గుంటూరు వార్తలు
ఆదివారం, 30 ఆగష్టు 2026

# వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామమూర్తి : జిల్లా కలెక్టర్

**గుంటూరు, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి పంతులు అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. గిడుగు రామమూర్తి గొప్ప భాషా ప్రేమికుడు అని చెప్పారు. గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు అధికార భాషా దినోత్సవం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవహారిక భాష అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది. రామమూర్తి పంతులు అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా వ్యవహారిక భాషోద్యమం కోసం గ్రాంథికవాదులతో అలుపెరగని పోరాటం చేశారన్నారు. నోటిమాటకు, చేతి రాతకు సంధానం కుదిరినప్పుడే భాషకు మాధుర్యం ఉంటుందని భావించారని చెప్పారు. పండితులకే పరిమిత మైన భాషను, కొద్ది మంది మాత్రమే చదువుకునే వెసులు బాటు ఉన్న విద్యను సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ఆయన పరితపించారని పేర్కొన్నారు. శిష్టవ్యవహారిక భాషకు పట్టం కట్టినప్పుడ ఇది సాధ్యమవుతుందని సంప్రదాయ భాషావాదులపై సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. ప్రజల



భావాలకు అనుగుణంగా భాష ఉండాలనీ, వాళ్ళ భావాలను అందరికీ అర్థమయ్యేరీతిలో రాయగలగాలనీ, అందుకే వాడుక భాష చాలా అవసరం అని గిడుగు రామమూర్తి గట్టిగా వాదించారన్నారు. గురజాడ అప్పారావు, గిడుగు ఇద్దరూ అభ్యుదయవాదులు మాత్రమేకాదు, చక్కటి భావజాలాలను కలబోసుకున్న మిత్రులు అన్నారు. సవర భాష నేర్చుకొని అదే భాషలో పుస్తకాలు రాసి, సొంత డబ్బుతో బడులు ఏర్పాటు చేసి, సవరలకు చదువు చెప్పే ఏర్పాట్లను గిడుగు రామమూర్తి చేశారని తెలిపారు. ముప్పై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్నీ, 1936లో 'సవర-ఇంగ్లీషు కోశాన్ని తయారు చేశారన్నారు. ఆదిమ సవర జాతి గిరిజనుల భాషకు లిపిని, నిఘంటువును రూపొందించిన మహనీయుడు గిడుగు అన్నారు. ప్రభుత్వం ఆయనకు కైజర్-ఏ-హింద్' అనే స్వర్ణపతకాన్ని ఇచ్చి గౌరవించిందన్నారు. 1919-20ల మధ్య వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కొరకు 'తెలుగు' అనే మాసపత్రిక నడిపారని చెప్పారు. తెలుగువారు ఉన్నత స్థితిలో నిలిచినప్పుడు మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను కూడా అదే స్థాయిలో ప్రపంచానికి తెలుస్తాయన్నారు.

**జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ,** భాష ఔన్నత్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. వ్యవహారిక భాష ఉంటే సాధారణ ప్రజానీకంకు సైతం చేరువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.రమాకాంత్, ప్రాంతీయ రవాణా అధికారి కె.శ్రీహరి, పర్యాటక అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ -16 విస్తరణకు కీలక ముందడుగు

**గుంటూరు, 29 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మంగళగిరి ఎయిమ్స్ పరిధిలోని 3.34 ఎకరాల భూమిని ఎన్ హెచ్ -16 రోడ్ ఎక్సటెన్షన్ కారిడర్ (ఈ -13 రోడ్ ) నిర్మాణం కోసం కేటాయించేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకున్న చొరవతో ఈ భూ కేటాయింపులకు మార్గం సుగమయిందని, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ఎయిమ్స్ మంగళగిరి భూమికి బదులుగా 10 ఎకరాల ప్రత్యామ్నాయ భూమిని జిల్లా యంత్రాంగం ద్వారా త్వరగా అప్పగించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించిందని డా. పెమ్మసాని తెలిపారు. 10 ఎకరాల భూమి అప్పగింత పూర్తయిన వెంటనే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెమసాని మాట్లాడుతూ, ఎన్ హెచ్ -16 విస్తరణ కారిడర్ నిర్మాణానికి అవసరమైన భూ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, ఈ నిర్ణయం మంగళగిరి - గుంటూరు ప్రాంతాల్లో రహదారి కనెక్టివిటీని మెరుగుపరిచే దిశగా కీలక ముందడుగు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఎయిమ్స్ మంగళగిరికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు 183 ఎకరాల భూమిలో ఇంకా



పెండింగ్‌లో ఉన్న 6.04 ఎకరాల భూమి డీమార్కేషన్, అప్పగింత ప్రక్రియను కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పూర్తి చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించినట్లు తెలిపారు. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఎన్ హెచ్-16 విస్తరణ పనులకు అవసరమైన భూ సమస్యలను పరిష్కరించి, మంగళగిరి--గుంటూరు ప్రాంతంలో మెరుగైన రహదారి మౌలిక వసతులు, వేగవంతమైన కనెక్టివిటీ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు.

**గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ పరిహారపు 4వ విడత బిల్లులు విడుదల**

గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ భూములు ఇచ్చిన రైతులకు భూసేకరణ పరిహారం అందించే ప్రక్రియలో మరో ముందడుగు పడిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. భూసేకరణ పరిహారానికి సంబంధించి 51 మంది రైతులకుగానూ 4వ విడత కింద రూ. 17.09 కోట్ల విలువైన 5 సి ఎఫ్ ఎం ఎస్ బిల్లులు సిద్ధంగా ఉన్నాయని, ఇవి గరపాడు, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, కొండేపాడు, రావిపాడు గ్రామాలకు సంబంధించినవని తెలిపారు. ఇందులో భాగంగా మిగిలిన సుమారు రూ.14 కోట్ల చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ కోసం భూములు ఇచ్చిన ప్రతి రైతుకు రావాల్సిన పరిహారం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, పెండింగ్ చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల సహకారంతో చేపడుతున్న గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ ఫేజ్-1ను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, వారికి రావాల్సిన పరిహారం సకాలంలో అందేలా చర్యలు కొనసాగుతాయని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు.

# 'నేత్రదానం' ఉద్యమంలో పాల్గొనండి.. 'దృష్టి సందేశ దాత' అవ్వండి

**గుంటూరు, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నేత్ర దానం ఉద్యమంలో పాల్గొనండి. దృష్టి సందేశ దాత అవ్వండి, అని ప్రజలకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలులో భాగంగా పోస్టర్ లను శనివారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేత్రదానం గురించి, ప్రతి వీధిలో, ప్రతి ఊరిలో, ప్రతి సమాజ సంక్షేమ సమితిలో అన్నివిధాలా ప్రచారం చేయాలని కోరారు. ప్రజలకు చెప్పడం వల్ల ఈ ఉద్యమానికి మద్దతు లభిస్తుందన్నారు. నేత్ర దానం చేయడం ద్వారా మరణించిన అనంతరం కూడా ప్రపంచాన్ని మీ కళ్ళు చూస్తాయని అన్నారు. కళ్ళజోడు పెట్టుకొనేవారు, మధుమేహం, అధిక బ్లడ్ ప్రెషర్, ఉబ్బసం వ్యాధు




లతో బాధపడేవారు కూడా నేత్రదానం చేయవచ్చన్నారు. కంటి శుక్లాల (కెటరాక్ట్) ఆపరేషన్ చేయించుకొన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చని తెలిపారు. ఒకరు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికి కంటి చూపు లభిస్తుందని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కె. విజయలక్ష్మి మాట్లాడుతూ, మరణించిన 6 గంటల లోపు నేత్రాలను తీయవలసి ఉంటుందన్నారు. సకాలంలో నేత్రదానం జరిగేలా చూడటంలో ముఖ్య భూమిక నిర్వహం చాలన్నారు. మరణించిన వ్యక్తి తన నేత్రాలను దానం చేస్తున్నట్టు ఇదివరకే ప్రతిజ్ఞ చేసినా, చేయకపోయినా సరే, ఆ కుటుంబం వారి అనుమతితో కూడా కళ్ళను తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి : డి.ఆర్.ఓ



**గుంటూరు, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కె. ఖాజావలి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రహదారి ప్రమాదాల పరిస్థితి, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, రహదారుల భద్రతా ప్రమాణాలపై సమీక్షించారు. ముందుగా సమావేశ ఉద్దేశాలను ఉప రవాణా కమీషనర్ సీతారామిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించి, వాటి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్‌లు, స్ట్రీట్ లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు తదితర భద్రతా చర్యలను పరిశీలించి చేపట్టాలని తెలిపారు. అలాగే జిల్లా పరిధిలోని నేషనల్ హైవే పై విద్యుత్ దీపాలు సరిగా వెలగడం లేదని వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేషనల్ హైవే లో సర్వీస్ రోడ్ల దగ్గర స్పీడ్ బ్రేకర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర సేవలు వేగంగా అందేలా పోలీస్, రవాణా, వైద్య, ఆర్అండ్‌బీ, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ టి ఓ శ్రీహరి రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ ఏ ఐ, పోలీస్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరణ్యారామం ప్రదేశాన్ని సందర్శించిన ఏపీ గ్రీన్ సొసైటీ ఛైర్‌పర్సన్ నాగబాబు

**గుంటూరు, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఏపీ గ్రీన్ సొసైటీ ఛైర్‌పర్సన్ కొణిదెల నాగేంద్రబాబు శనివారం అరణ్యారామం ప్రదేశాన్ని సందర్శించి అక్కడ కొనసాగుతున్న పనులను పరిశీలించారు.



అరణ్యారామం ప్రదేశంలో చేపడుతున్న వృక్షాల తరలింపు (ట్రాన్స్‌లోకేషన్) ప్రక్రియను ఆయన పరిశీలించి అభివృద్ధి పనుల సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను పరిరక్షించి సంరక్షించేందుకు అటవీ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. ఇప్పటివరకు వృక్ష సంరక్షణ చర్యల్లో భాగంగా అరణ్యారామం ప్రదేశం నుంచి 45 చెట్లను విజయ వంతంగా తరలించారు. అనంతరం కొణిదెల నాగేంద్రబాబు అరణ్యారామం లేఅవుట్ ప్రణాళికలు ప్రతిపాదిత అభివృద్ధి పనులను ప్రదర్శిస్తున్న ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం నందనవనం ప్రదేశాన్ని సందర్శించి, శుభప్రదంగా భావించే వేప,రావి చెట్లను కలిపి నాటారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ కార్యకలాపాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులను సమీకరించేందుకు పరిశ్రమలు ఇతర రంగాల ప్రతినిధులకు అవగాహన కల్పించే అంశంపై కొణిదెల నాగేంద్రబాబు అటవీశాఖ అధికారులతో టిచర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు పరిశ్రమలు ఇతర భాగస్వామ్య వర్గాలు చురుకైన భాగస్వామ్యం అందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో డా. పి.వి.చలపతి రావు, బి.ఎన్.ఎన్. మూర్తి, ఐ.ఎఫ్.యస్, సి.సి.ఎఫ్, యస్.యస్.డీ.ఏ ఉ సీఈఓ, ఏపీ గ్రీన్ సొసైటీ వై. శ్రీనివాసులు రెడ్డి, IFS, గుంటూరు, ఎన్. నాగేశ్వరరావు, IFS, సీసీఎఫ్, వైల్డ్‌లైఫ్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతే లక్ష్యం.. 200 హెల్మెట్లు పంపిణీ

## హరికృష్ణ వర్ధంతి సందర్భంగా టీం తారక్ ట్రస్ట్ అవగాహన కార్యక్రమం

**గుంటూరు, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు 200 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వేగం కంటే ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నగరంపాలెం సీఐ ఎం. రాజేష్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య, నగరంపాలెం ఎస్ఐ రాంబాబు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్టేట్ కన్వీనర్ పుల్లా సుందరంబాబు, గుంటూరు జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు మద్ది రామకృష్ణ, గ్రంధి అనిల్‌కుమార్, వీఎన్ఆర్ టీం, గుంటూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ టీంలను నిర్వాహకులు అభినం దించారు. టీం తారక్ ట్రస్ట్ ఫౌండర్ మనోజ్ యార్లగడ్డ, కో-ఫౌండర్లు వంశీకృష్ణ కాగిత, కార్తీక్ యార్లగడ్డ, సభ్యులు శ్యాం యార్లగడ్డ, అవినాష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. హరికృష్ణ సేవా స్ఫూర్తితో ప్రజల ప్రాణ భద్రత కోసం మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# 150 వీధి కుక్కలకు ఏబిసి చేయడానికి పటిష్ట చర్యలు : జి.ఎం.సి కమిషనర్



**గుంటూరు, 29 ఆగస్ట్ 29.2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరంలో ప్రతి రోజు 150 వీధి కుక్కలకు నిర్దేశిత నిబందనల మేరకు ఏబీసి చేయడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం పొన్నూరు రోడ్ లోని ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్) తనిఖీ చేసి, సెంటర్‌లో కుక్కలకు అందిస్తున్న వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిర్వహణ తీరు, ఆపరేషన్ థియేటర్ల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించి, సెంటర్ పనితీరుపై పశువైద్య అధికారులు, నిర్వహణ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షించి, పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వీధి కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్, యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ ల ప్రక్రియ వేగవంతం కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతిరోజూ కనీసం 150 వీధి కుక్కలకు ఏబీసీ శస్త్రచికిత్సలు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కుక్కలను సురక్షితంగా ఏబీసీ సెంటర్‌కు తీసుకురావడానికి అవసరమైన డాగ్ క్యాచింగ్ బృందాన్ని పరిధిని బట్టి అదనపు వాహనాలను కాంట్రాక్ట్ ఏజెన్సీయే తీసుకోవాలని ఆదేశించారు. శస్త్రచికిత్సల సంఖ్యను మాత్రమే ప్రామాణికంగా తీసుకోకుండా, నిర్దేశిత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ అంతా జరగాలని స్పష్టం చేశారు. ఆపరేషన్ పూర్తయిన తర్వాత కుక్కలు త్వరగా కోలుకునేందుకు వీలుగా వాటికి సరిపడా సమయం, పోషకాహారం, అవసరమైన యాంటీ-రేబీస్ వ్యాక్సినేషన్, తగిన పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయిలో కోలుకున్న తర్వాతే వాటిని అవి పట్టుబడిన ప్రాంతాల్లోనే సురక్షితంగా వదిలిపెట్టాలని తెలిపారు. ఏబీసీ సెంటర్ లో నిర్మాణంలో ఉన్న అదనపు నిర్మాణాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని, సెంటర్ కి కాంపౌండ్ వాల్, మెయిన్ గేటు నిర్మాణం చేయాలని ఎస్ఈని ఆదేశించారు. ఏబీసి సెంటర్ నిర్వహణకు ఎవరైనా జంతు ప్రేమికులు లేదా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే వారికి నిర్వహణ భాధ్యతలు కేటాయించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విఏఎస్ ని ఆదేశించారు. నగరంలో రోడ్లపై ఆవులు, ఎద్దులు తిరిగితే వాటిని జిఎంసి గోశాలకు తరలించాలని, సదరు యజమానులపై అపరాధ రుసుం కూడా విధించాలని స్పష్టం చేశారు. అనంతరం కెవిపి కాలనీ మెయిన్ రోడ్ లో జిఎంసి నుండి ముందస్తు అనుమతి లేకుండా రోడ్ ని తవ్వి కేబులింగ్ చేసిన ఏజన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసి, సదరు ఏజన్సీకి నోటీసులు జారీ చేయాలని, అలాగే వారితోనే రోడ్ రీ స్టోర్ చేయించాలని డిఈఈ, ఏఈలను ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా కేబుల్ లైనింగ్ కోసం రోడ్ తవ్వాలి అంటే తప్పనిసరిగా జిఎంసి నుండి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఏసిపి జకిరా, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్న ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం

## బొడిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెమ్మసాని



**గుంటూరు, 29 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని బొడిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి, అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, తరాలు మారినా, రాజకీయాలు ఎన్ని మార్పులు చెందినా తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ ని తలుచుకున్న ప్రతిసారీ ఢిల్లీని సవాలు చేసిన ధైర్యం, స్వార్థం లేని ప్రజాసేవ, పేదల పట్ల అంకితభావం గుర్తుకు వస్తాయని తెలిపారు. బొడిపాలెం గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి సుమారు రూ.15 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్న గ్రామాల్లో బొడిపాలెం ఒకటని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీకి విశేషమైన మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, చెరువు అభివృద్ధి, జల్ జీవన్ మిషన్ పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న స్మశానవాటిక రహదారి, గ్రామీణ రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశంలోనే అత్యుత్తమ సంక్షేమ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్నాయని పేర్కొన్నారు. పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీ-యింబర్స్‌మెంట్, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. సంక్షేమంతో పాటు ప్రజలకు తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం, వెలిగొండ, గుంటూరు ఛానల్, హంద్రీ-నీవా వంటి దీర్ఘకాలిక ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. గ్రామాలు బలోపేతం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరిగేలా, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో గ్రామాలు కూడా పట్టణాల స్థాయిలో అభివృద్ధి చెందేలా కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. అన్న ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని డా. పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# సాధారణ టెట్ నిర్వహణకు వ్యతిరేకంగా రేపల్లెలో యూటీఎఫ్ భారీ బైక్ ర్యాలీ



**రేపల్లె, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రభుత్వం స్పెషల్ టెట్ స్థానంలో సాధారణ టెట్ నిర్వహణకు సిద్ధం కావడాన్ని నిరసిస్తూ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (ఖుఫ్) ఆధ్వర్యంలో రేపల్లెలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ తాలూకా, రింగ్ రోడ్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతారావు మాట్లాడుతూ.. స్పెషల్ టెట్‌లో అర్హత మార్కులు తగ్గించాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులకే పరీక్ష నిర్వహించాలని, ఆఫ్‌లైన్ పద్ధతిలోనే పరీక్ష జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. సీఐటీయూ మరియు ప్రజా సంఘాల మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంబి సుబ్రహ్మణ్యం, రేపల్లె మండల అధ్యక్షులు జి. సుబ్రహ్మణ్యం, సీఐటీయూ జిల్లా కోశాధికారి సీహెచ్. మణిలాల్, కార్యదర్శి వి. సుబ్బారావు, నాయకులు చుక్కా కోటేశ్వరరావు, కే. రాంబాబు, గణపయ్య, రవీంద్ర, రాజు భూషణం తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల నిబద్ధతకు దక్కిన గౌరవం

## నూతన ఎమ్మెల్సీ వర్ల రామయ్య సన్మాన సభలో కేంద్రమంత్రి పెమ్మసాని

## తప్పు పై గర్జించే గొంతు వర్ల రామయ్య : గళ్ళా మాధవి

**గుంటూరు, 29 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, లీడ్కాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు ఆధ్వర్యంలో నూతన ఎమ్మెల్సీ వర్ల రామయ్యకి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సబ్-ఇన్స్పెక్టర్ గా ప్రారంభమైన వర్ల రామయ్య ప్రస్థానం డి.ఎస్.పి గా, పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయడం, తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో మెంబెర్‌గా పనిచేయడం, ప్రతిపక్షంలో ప్రజా గొంతుకగా పోరాడటం వరకు సాగిందని తెలిపారు. ఆయన సహనం, ఓర్పు, నిరీక్షణ, నిబద్ధత, విధేయతకు పట్టాభిషేకమే ఈరోజు జరుగుతున్న సన్మాన కార్యక్రమం అని పేర్కొన్నారు. 2001లో డి.ఎస్.పి పదవిలో ఉన్నప్పటికీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చిన వర్ల రామయ్య దాదాపు 25 సంవత్సరాల విలువైన కాలాన్ని తెలుగుదేశం పార్టీ కోసం త్యాగం చేశారని తెలిపారు. ఇంత సుదీర్ఘ కాలం నీతి, నిజాయితీ, నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన విధానం తమలాంటి వారందరికీ ఆదర్శమని అన్నారు. అవకాశాలు ఆలస్యమైనా పార్టీ మారకుండా, ఏ ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చామో ఆ ఆశయాన్ని వదులుకోకుండా నిబద్ధతతో పనిచేస్తే, కొంత ఆలస్యమైనా తప్పకుండా అవకాశం లభిస్తుందని వర్ల రామయ్య ప్రస్థానం నిరూపిస్తోందని తెలిపారు.

**సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట :** సమాన హక్కులు, రాజకీయ అవకాశాల ద్వారా ప్రజలకు నిజమైన గౌరవం, స్వేచ్ఛ, అధికారం కల్పించడంలో అన్న నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని డా. పెమ్మసాని పేర్కొన్నారు. మోత్కుపల్లి నర్సింహులుని తెలంగాణలో రాష్ట్రస్థాయి నాయకుడిగా, ప్రతిభా భారతిని మహిళా స్పీకర్‌గా, జి.ఎం.సి. బాలయోగిని పార్లమెంట్ స్పీకర్‌గా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఉద్యమం నుంచి వచ్చిన పిల్లి మాణిక్యరావుకి లీడ్కాప్ ఛైర్మన్ పదవితో పాటు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంపీలతో సమావేశమైన భవనానికి జీఎంసీ బాలయోగి ఆడిటోరియం అని పేరు ఉండటం ప్రతి తెలుగువారికి గర్వ కారణమని పేర్కొన్నారు. వర్ల రామయ్య ని సన్మానించేందుకు వివిధ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆప్యాయతతో, ఆనందంతో తరలిరావడం ఆయన పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని తెలిపారు. వర్ల రామయ్యకి ఈ మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ సహా పార్టీ నాయకత్వానికి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన వర్ల రామయ్య మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు మరియు తెలుగుదేశం పార్టీకి మరింత సేవ చేయాలని పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

**తప్పు పై గర్జించే గొంతు వర్ల రామయ్య : గళ్ళా మాధవి**

తెలుగుదేశం పార్టీలో దశాబ్దాలుగా నిబద్ధతతో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన సీనియర్ నాయకులు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య శాసనమండలి సభ్యునిగా (ఎమ్మెల్సీ) ఎన్నికైన సందర్భంగా గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, ఎమ్మెల్సీగా ఎన్నికైన వర్ల రామయ్యను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మాట్లాడుతూ, వర్ల రామయ్య రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడటానికి తన వయస్సు, అనుభవం రెండూ సరిపోవని, తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆయన వీర విధేయుడిగా నిలిచారని కొనియాడారు. మైక్ ముందు ప్రత్యర్థుల తప్పులను నిర్భయంగా ఎండగడుతూ, తన వాణితో రాజకీయ










ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించే సింహగర్జనగా వర్ల రామయ్య పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. శాసనమండలిలోకి ఆయన అడుగుపెట్టడం పార్టీకి మరింత బలాన్నిస్తుందన్నారు. గతంలో శాసనమండలి పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేసిన వర్ల రామయ్య, ఇప్పుడు అదే సభలో ప్రజల గొంతుకగా నిలబడి ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడాలని ఆకాంక్షించారు. తన వాణితో వైసీపీ నాయకత్వానికి నిజమైన వణుకు పుట్టించేలా ప్రజా ప్రయోజనాల కోసం గళం విప్పాలని కోరారు. యువ నాయకులను ప్రోత్సహించడం, వారికి రాజకీయ దిశానిర్దేశం చేయడం వర్ల రామయ్య ప్రత్యేకత అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రాజకీయాల్లో కొత్తగా ఎదుగుతున్న నాయకులను ఆప్యాయంగా ఆహ్వానిస్తూ, వారికి మార్గనిర్దేశం చేసే గొప్ప నాయకుల్లో వర్ల రామయ్య ముందు వరుసలో ఉంటారని అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో కూడా ఆయన నుంచి ఎన్నో సూచనలు, సలహాలు పొందినట్లు గుర్తు చేసుకున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా పలుమార్లు ఒకే వేదికను పంచుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. వర్ల రామయ్య తన అనుభవం, రాజకీయ పరిజ్ఞానంతో పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సభలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, చైర్‌పర్సన్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



## హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో వీఎంసీ తనిఖీలు



**విజయవాడ, 29 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ హెచ్చరించారు. నగరంలోని 39, 40, 41, 42వ శానిటరీ డివిజన్ల పరిధిలో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో శానిటరీ సూపర్వైజర్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. తిరుమల రెస్టారెంట్, బాలాజీ హోటల్, పాండు హోటల్, గుప్తా టిఫిన్ సెంటర్ తదితర ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత, ఆహార వ్యర్థాల నిర్వహణ, డస్ట్‌బిన్ల ఏర్పాటు, పరిసరాల పారిశుధ్యాన్ని పరిశీలించారు. తనిఖీల్లో కొన్ని హోటళ్లలో ఫుడ్ వేస్ట్‌ను సక్రమంగా నిర్వహించకపోవడం, డస్ట్‌బిన్లు లేకపోవడం, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడం వంటి లోపాలను గుర్తించారు. నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి రూ.4,000 జరిమానా విధించారు. లోపాలు గుర్తించిన హోటల్ యజమానులకు నోటీసులు జారీ చేసి, 7 రోజుల్లోగా లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లోపాలను సరిచేయకపోతే ట్రేడ్ లైసెన్స్ రద్దుతో పాటు నిబంధనల ప్రకారం మరిన్ని జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.వి.ఎస్. శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆదినారాయణ, వి. శ్రీనివాస్, జె. దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు గ్రామంలో ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం







**ప్రత్తిపాడు, 29 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మనీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బద్ది మనీ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనలు ప్రకారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ ద్వారా నిర్వహించే పశు వైద్య శిబిరాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఈ శిబిరంలో పశువులకు సంబంధించిన వ్యాధులకు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరానికి 15000 రూపాయలకు పశువుల వ్యాధికి మందులు నిమిత్తం మార్కెట్ కమిటీ నుండి నిధులు కేటాయించినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి జి. విజయకుమార్ తెలిపారు. ఈ శిబిరంలో పత్తిపాడు పశుసంవర్ధక శాఖ ఏడి చిక్కం యోగేశ్వర్, పశు వైద్యులు సతీష్ కుమార్ ఏలూరు గ్రామముతో పాటు పరిసర గ్రామాల నుండి వచ్చిన పశువులను పరీక్ష చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డివరలక్ష్మి, మాజీ సర్పంచ్ రొంగల సత్యనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ అడ్డాల త్రిమూర్తులు, పంచాయతీ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, గ్రామస్తులు, అధిక సంఖ్య రైతులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి: చేనేత ఐకాస పిలుపు



**చెరుకుపల్లి, 29 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన కోసం సెప్టెంబర్ 2వ తేదీన మంగళగిరి పట్టణంలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. శనివారం చెరుకుపల్లి మండలంలోని కనగాల, రాజవోలు, గుళ్ళపల్లి, చెరుకుపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం ఐకాస నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, మద్రివాడ వెంకట్రావులు విలేకరులతో మాట్లాడారు. చేనేత సహకార సంఘాలకు రావలసిన తక్షణ బకాయిలను చెల్లించాలని, పాలకవర్గ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని మరియు చేనేతపై జీఎస్టీని పూర్తిగారద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధనకై జరిగే ఈ సదస్సులో రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కె. శివరామకృష్ణ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఫార్మర్స్ హాస్టల్ నిర్మాణం




**లాం (గోరంట్ల), 29 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రైతులకు మరింత మెరుగైన సేవలు,శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, ICAR-ATARI CËHŽ-X, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గుంటూరు లాంలో నిర్మించిన ఫార్మర్స్ హాస్టల్ బిల్డింగ్ ఘనంగా ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు. ఈ కార్యక్రమానికి ×జూ= న్యూఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. రాజ్‌బీర్ సింగ్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వివిధ శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యే రైతులకు అవసరమైన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. రైతు బలోపేతమే రాష్ట్ర ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు నూతన వ్యవసాయ విధానాలు, పంటల సాగులో మెరుగైన పద్ధ తులు, అధిక దిగుబడులు సాధించే సాంకేతి కతపై అవగాహన కల్పించడం ద్వారా వ్యవ సాయ రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లవచ్చన్నారు. రైతుల అవసరాలకు అను గుణంగా ఇటువంటి మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.రైతు సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత అందుబాటులోకి తీసుకు రావడం అనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్ర మాలు భవిష్యత్‌లో రైతులకు మరింత ప్రయో జనం చేకూర్చేలా కొనసాగుతాయని నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వి. రమణ, SVVU తిరుపతి, వైస్ ఛాన్సలర్ డా. షేక్ ఎన్. మీరా, డైరెక్టర్, ICAR-ATARI జోన్-10, హైదరాబాద్, బోర్డ్ ఆఫ్ మేనేజ్ మెంట్ సభ్యులు, అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం**

**సిద్దిపేట,ఆగస్ట్29 :** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం. ÷-రజల సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. సూరారం-పొలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవసరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని కోరడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలియజేయడం జరిగింది.

## నీట్ పరీక్షకు ఒకరోజు ముందు విషాదం

**ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని**

**హైదరాబాద్,ఆగస్ట్29 :** నీట్ పీజి పరీక్షకు ఒకరో.జు ముందు నగరంలో విషాదం చోటుచేసుకుంది.నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాద ఘటన జరిగింది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒక్కగానొక్క కూతురు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరీక్షల మానసిక ఒత్తిడే యువతి ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై దానం ఆగ్రహం

**అధికారుల తీరుపై మండిపాటు**

**హైదరాబాద్,ఆగస్ట్29 :** ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఖైరతాబాద్ గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని లక్కీ డ్రా ద్వారా లబ్దిదాలను ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే రాకముందే అధికారులు లక్కీ డ్రాను ప్రారంభించారు. దీనిపై దానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వచ్చేలోపే గృహలక్ష్మి లక్కీ డ్రా ప్రారంభించడంపై దానం నాగేందర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారని అధికారులపై సీరియస్ అయ్యారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన దానం నాగేందర్.. కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు. కాగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఎ÷-లాట్ల లక్కీ డ్రా హైదరాబాద్ క్యూర్ పరిధిలో కొనసాగుతోంది. కోర్ అర్బన్ ప్రాంతంలోని తొలి విడతలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఇళ్ల కేటాయింపు పక్రియ పారదర్శకంగా జరగనుంది. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## మెట్రో స్టేషన్లలో ఆన్‌లైన్ సమస్యలు

**ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు తెలరుచోక ప్రయాణికుల ఇబ్బంది**

**అంతా సర్దుకుందంటున్న మెట్రో అధికారులు**

**హైదరాబాద్,ఆగస్ట్29 :** హైదరాబాద్ మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో మెట్రో అధికారులు స్పందించారు. మెట్రో రైలు సేవల్లో ఎలాంటి సాంకేతిక లోపం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం నగరంలో మెట్రో రైలు సేవలు సాఫీగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలోని మెట్రో స్టేషన్లలోనూ ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేవని చెప్పుకొచ్చారు. ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెట్రో సేవలు సాఫీగానే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు ఆలస్యంగా ఓపెన్ అయ్యాయని అధికారులు తెలిపారు. స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ కారణంగానే గేట్లు తెరవడంలో కొంత ఆలస్యం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ఎల్బీనగర్ సహా హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో సేవలు సాధారణ స్థితిలో కొనసాగుతున్నాయని ఎల్అండ్‌టీ మెట్రో అధికారులు వెల్లడించారు. అయితే ఆన్‌లైన్‌లో ముందుగానే టికెట్లు కొనుగోలు చేసుకున్న ప్రయాణికులు మెట్రో స్టేషన్ల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టికెట్ తీసుకున్నప్పటికీ ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద స్కానింగ్ సమస్యలు తలెత్తడంతో ప్రయాణికులు క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో మెట్రో స్టేషన్ సిబ్బంది కూడా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్ టికెట్ తీసుకున్న తర్వాతా గేట్ల వద్ద వేచి ఉ ండాల్సి రావడంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తరచుగా ఆన్‌లైన్ టికెటింగ్, స్కానింగ్

సేవల్లో అంతరాయాలు ఏర్పడుతుండటంపై మెట్రో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించి ఆన్‌లైన్ టికెటింగ్, స్కానింగ్ సేవలను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇద్దరు రియల్టర్ల చేతిలో రాష్ట్రం ఆగం

**రేవంత్, పొంగులేటి ప్రజల ఉసురు తీస్తున్నరు**

**పిచ్చోడి చేతిలో రాయిలా కాంగ్రెస్ పాలన**

**కేసీఆర్ పాలన ప్రజల చుట్టూ తిరిగితే**

**రేవంత్ పాలన భూముల చుట్టూ తిరుగుతున్నది**

**దరఖాస్తుల్లేకుండానే రేవంత్, పొంగులేటి**

**ఇండ్లను నిషేధిత జాబితా నుంచి తీసేసింద్రు**

**మీకోన్యాయం.. ప్రజలకు మరోటా రేవంత్‌రెడ్డీ?**

**22ఏ నుంచి ప్రజల ఆస్తులు తొలగించకుంటే**

**బాధితులతో కలిసి పోరాటం చేస్తం: హరీశ్**



**సంగారెడ్డి, ఆగస్టు 29 :** రియల్ ఎస్టేట్ వ్యాపారులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతిలో రాష్ట్రం ఆగమవుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 22ఏ నిషేధిత జాబితాలో పేదలు, రైతుల భూములను చేర్చి వారి ఉ సురుపోసుకుంటున్నారని నిప్పులుచెరిగారు. ఎలాంటి దరఖాస్తులు ఇవ్వకుండానే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి నివాస గృహాలను 22ఏ జాబితా నుంచి రాత్రికి రాత్రి తొలగించిన ప్రభుత్వం.. రాష్ట్రంలోని సామాన్యులు, రైతులు భూములు, ఆస్తులను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బాధితులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హరీశ్‌రావు హెచ్చరించారు.తెలంగాణ టూరిజం శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని 22ఏ జాబితా బాధితులతో కలిసి నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిషేధ జాబితాలో భూములను చేర్చి డబ్బులు దండుకునేందుకే రేవంత్‌రెడ్డి, పొంగులేటి స్కెచ్ వేశారని ఆరోపించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కాదని.. పొంగులూటీ అంటూ ఎద్దేవా చేశారు. పొంగులేటి దురాశ.. భవిష్యత్తులో ఆయన దుఃఖానికి కారణం అవుతుందని హెచ్చరించారు. 22ఏ జాబితాలో అధికారుల తప్పు ఉన్నదని చెబుతున్న ప్రభుత్వం.. వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి నాలుగు నెలల క్రితమే నల్లగొండ జిల్లాలో 40వేల ఎకరాలకు పైగా భూములను నిషేధిత జాబితాలో చేర్చారని, వెంటనే తొలగించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం పట్టించుకోలేదని నిలదీశారు.

**పొంగులేటి రాజీనామా చేయాలి**

రాష్ట్రంలోని వేలాది ఎకరాల భూములు, నివాసగృహాలను 22ఏ జాబితాలో చేర్చి సామాన్యులు, రైతుల ఉసురుతీస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జాబితాలో 98శాతం భూ సమస్యలను పరిష్కరించామని పొంగులేటి బొంకుతున్నారని, అలా అయితే ఒక్క పటాన్‌చెరు నియోజకవర్గంలోనే 53వేల ఎకరాలు, లక్షల ఇండ్లు జాబితాలో ఎలా ఉంటాయని ఆయన ప్రశ్నించారు. పొంగులేటి తప్పుచేస్తే ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని మండిపడ్డారు. 22ఏ దందాలో పొంగులేటి హస్తం లేకపోతే రేవంత్‌రెడ్డి వెంటనే ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని 50,560 ఎకరాలను వారంలోగా జాబితా నుంచి తొలగించాలని, లేకపోతే సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**పాలమూరు పరువు తీసిన రేవంత్‌రెడ్డి**

ప్రజావ్యతిరేక పనుల చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లా పరువు తీస్తున్నారని 22ఏ బాధితుడు శ్రీనివాస్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 22ఏ బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్‌లోని కేఎస్ఆర్‌కాలనీవాసి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. తన ఇంటితోపాటు తన కాలనీలోని వందలాది ఇండ్లను జాబితాలో చేర్చారని, ఈ కారణంగా తన మిత్రుడు శ్యామ్ కుమార్తె పెండ్లి ఆగిపోయిందని ఆవేదనతో చెప్పాడు. తాను పాలమూరు జిల్లావాసినే అని, అదే జిల్లాకు చెందిన సీఎం రేవంత్‌రెడ్డి.. జిల్లా పరువుతీస్తున్నారని మండిపడ్డారు. అలాగే చిట్కుల్ గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రావణ్ మాట్లాడుతూ చిట్కుల్‌లో దివంగత మాజీ సీఎం అంజయ్య హయాంలో 1980లో చిట్కుల్‌లో చేసిన లేఔట్లను 22ఏ జాబితాలో చేర్చారని తెలిపారు.

చిట్కుల్‌లోని ఆరు కాలనీల్లో 22ఏ జాబితాలో చేర్చడంతో ఇండ్ల క్రయవిక్రయాలు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా జాబ్ చేయాలో 22ఏ జాబితా నుంచి తమ ఇండ్లను తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగాలో అర్థంకావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జాబితా నుంచి తన 284 గజాల స్థలాన్ని తొలగించేందుకు రెవెన్యూ అధికారులు రూ.2 కోట్లు డిమాండ్ చేశారని 22ఏ బాధితుడు మధుసూదన్ కుమార్ వాపోయాడు. కోర్టు ఆదేశించినా పట్టించుకోకుండా తమ ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చారంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఆందోళన వద్దని, బీఆర్ఎస్ అండగా ఉ ంటుందని హరీశ్‌రావు వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పటాన్‌చెరులో 22ఏ జాబితాలో చేర్చిన భూములు, ఇండ్ల వివరాలను హరీశ్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మెట్టుకుమార్ యాదవ్, కొలను బాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పాండురంగా౯ెడ్డి, సోమిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తం కండి

**కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకదృష్టి**

**అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర ఆదేశాలు**

**హైదరాబాద్,ఆగస్ట్29 :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అజాగ్రత్తగా ఉంటే విజృంభిస్తాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన అధికారులో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణెళి ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణెళి లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

## గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

**బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్.. మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్29 :** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

**గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..**

**పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్29 :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటీ శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా

శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటీ శ్రీహరి, చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటీ శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# ఆశలు సమాధి

**నేపాల్ విలయానికి 4 రోజులు**
**ఇంకా దొరకని 2400 మంది ఆచూకీ**
**వారిలో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈవో లక్ష్మీనాథ్**
**జాడలేని 77 మంది ఈశా బృందం**
**ఇప్పటిదాకా 675 మృతదేహాలు వెలికితీత**
**కుళ్లిపోయి ఉండటంతో నేపాల్లోనే ఖననం**
**భారీ వర్షాలతో పొంచి ఉన్న మరో వరద ముప్పు**
**భారతీయులను రక్షించడంపై ప్రత్యేక దృష్టిపెట్టండి**
**ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలకు ఖర్గే లేఖ**



**ఖాఠ్మండూ/న్యూఢిల్లీ :** జల విలయంతో అతలాకుతలమైన నేపాల్ శోకసంద్రంగా మారిపో యింది. వరద ముంచెత్తి నాలుగు రోజులైనా ఇంకా 2400 మందికి పైగా జాడ దొరకడం లేదు. దీనితో గల్లంతైనవారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో కూరుకుపోయారు. వెలికి తీసిన మృతదేహాల్లో తమ వారు ఎవరైనా ఉన్నారా అంటూ ఆస్పత్రుల వద్ద వెతు కుతున్నారు. మరికొందరు బురద, శిథిలాల్లో తమవారి జాడ ఏమైనా దొరుకుతుందేమోనని గాలిస్తున్నారు. కుప్పకూలిన ఇళ్లను చూసి సర్వం కోల్పోయిన ఆవేద నతో కన్నీళ్లు పెడుతున్నారు. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఘటన జరిగి నాలుగు రోజులైనా గల్లంతైన వారిలో చాలా మంది ఆచూకీ లభించకపోవడంతో.. వారు సజీవంగా ఉ ండ వచ్చనే ఆశలు సన్నగిల్లుతున్నాయి.

## ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు

మరోవైపు వర్షాలు కురుస్తుండటం, అంతా బుర దతో నిండిపోవడంలో సహాయక చర్యలకు ఇబ్బంది. ఎదురవుతోంది. నది పొడవునా ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలు బయటపడుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు 675 మృతదేహాలను వెలికితీశా మని నేపాల్ అధికారులు ప్రకటించారు. అయితేమృతదేహాలు కుళ్లిపోయి ఉండటంతో పోలీసులు వాటిని ఆయా ప్రాంతాల్లోనే ఖననం చేస్తున్నారు. మృతదేహాల ఫొటోలు, డీఎన్ఏ గుర్తింపు కోసం శరీర భాగాల శాంపిళ్లను తీసి భద్రపరుస్తున్నారు. పరిస్థి తులు చక్కబడిన తర్వాత.. గల్లంతైన వారి కుటుంబ సభ్యుల డీఎన్ఏతో పోల్చి, వివరాలను అందజేస్తామని అధికారులు తెలిపారు. 7 వేల మంది సైనికులు సహా 14 వేల మందితో సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. వరద పోటెత్తిన ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన, కొండలు, అడవుల్లో చిక్కుకున్న 4,500 మందిని ఇప్పటివరకు రక్షించామని నేపాల్ విదే శాంగ మంత్రి శిశిర్ బనాల్ వెల్లడిం చారు. ఇక అప్పర్ త్రిశూలి జలవిద్యుత్ కేంద్రం సొరంగంలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. బురదతో నిండిపోయిన ఆ సొరంగంలొంచి టికే 350 మందిని రక్షించగా, ఇంకా వంద మందివరకు లోపలే చిక్కుడుని ఉన్నారు. మరికొందరు సొరంగం బయట ప్రాజెక్టు ప్రాంతంలో పనిచేస్తూ కొటుకుపోయారు. భారత్టన్నెల్ రెస్క్యూ నిపుణులు, వైద్య సిబ్బందితో కూడిన 11 మంది బృందం... శనివారం నేపాల్ చేరుకుని సహా యక చర్యలు ప్రారంభించింది.

## సర్వం బురదలోనే..

భోటేకోషి నది వెంట 8జిల్లాల పరిధిలో పట్టణాలు, గ్రామాల్లో తీవ్రంగా నష్టం జరిగింది. ముఖ్యంగా మధ్య నేపాల్లోని రసువా, త్రిశూలి ప్రాంతాల్లో విధ్వంసం తీవ్రత స్పష్టంగా కనిపిస్తోంది. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా వ్యవస్థలు, ఇతర మౌలిక సదుపా యాలన్నీ ధ్వంసమయ్యాయి. చాలా ఇళ్ళు కొన్ని అడు గుల మేర బురదలో కూరుకుపోయి కనిపిస్తున్నాయి. వాహనాలు, వస్తువులు, ఇతర సామగ్రిలో చాలావరకు నీటిలో కొట్టుకుపోయాయి, బురద కింద కూరు కుని దెబ్బతిన్నాయి. వరదల సమయంలో ఎత్తయిన ప్రాంతాలకు, అడవుల్లోకి వెళ్లిపోయిన వారంతా.. తిరిగి వచ్చి తమ ఇళ్లను చూసుకుని భోరుమంటున్నారు.

## భారీ వర్షాలు.. మరోసారి వరద ముప్పు

శుక్ర, శనివారాల్లో భోటేకోషి నదీ వ్యవస్థ పరిధిలో గణనీయ స్థాయిలో వర్షాలు పడ్డాయి. దీనితో నదిలో నీటి మట్టం పెరుగుతోంది. దీనితో సహాయక చర్యలకు ఇబ్బంది ఎదురవుతోంది. మరోవైపు ఆది, సోమవా రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావ రణ శాఖ హెచ్చరించడంతో హై అలర్ట్ ప్రకటిం చారు. మరోవైపు ఎగువన మంచు కొండలు విరిగిపడి ఏర్పడిన సరస్సులు కూడా ఎప్పుడైనా తెగిపోయి.. వరద ముంచెత్తవచ్చని చైనా ఇప్పటికే హెచ్చరికలు కూడా జారీ చేసింది.

## భారతీయులపై ప్రత్యేక దృష్టిపెట్టండి: ఖర్గే

నేపాల్ వరదల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి రప్పించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టా లని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. ఈ మేరకు శనివారం వారికి లేఖ రాశారు. ఈ విపత్తును మానవతా వాదంతో పరిష్కరించాలని, అవసరమైతే మన దేశ విపత్తు నిర్వహణ దళాలను పంపాలని ఖర్గే విజప్తి చేశారు. సహాయక చర్యల్లో నేపాల్కు అండగా నిలవాలని కోరారు. మరోవైపు, నేపాల్ వరదల్లో చిక్కుకుపోయిన 88మంది భారతీయులను కాపాడినట్లు, ఇంకా 287మంది ఆచూకీ గల్లంతైనట్లు భారత విదే శాంగ శాఖ శనివారం వెల్లడించింది. నేపాల్లోని వర దల్లో గల్లంతైన వారి మృతదేహాలు దిగువన ఉన్న యూపీ, బిహార్లలోకి కొట్టుకువస్తున్నాయి. శుక్ర, శని వారాల్లో గండక్, బురాగండక్ నదుల్లో ఏడు మృతదే హాలను గుర్తించారు. ఆ దేహాల ఫొటోలు, ఇతర వివ రాలను నేపాల్ ప్రభుత్వానికి అందించనున్నట్లు పోలీ సులు తెలిపారు.

## కొట్టుకొచ్చిన లాకర్లో డబ్బు కొట్టేసిన జనం..

నేపాల్లోని రసువా ప్రాంతంలో వచ్చిన ఆకస్మిక వరదల్లో ఒక బ్యాంకు లాకర్ కొట్టుకుపోయి.. బెలు భోలా ప్రాంతంలో త్రిశూలి నది ఒడ్డుకు చేరింది. ఆది గమనించిన సానికులు.. లాకర్ ను పగలగొట్టి సొమ్మంతా తీసేసుకున్నారు. దీనిపై సమాచారం అందిన పోలీసులు.. విచారణ జరిపి 29 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 92 లక్షల నేపాలీ రూపా యలు (రూ. 57 లక్షలు) రికవరీ చేశారు.

## నేపాల్లో చిక్కుకుపోయిన 68 మంది ఆంధ్రులు

### 57 మంది సురక్షితం.. 11 మంది గల్లంతు


నేపాల్ వరదల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను సురక్షి తంగా స్వరాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలోని ఏపీ భవన్లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నేపాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. 5 011-23384016. 23387089, వాట్సాప్ నంబరు 9059824101లో కూడా సంప్ర దించవచ్చని ఏపీ భవన్ అధికారులు తెలిపారు. ఏపీ నుంచి 68 మంది నేపాల్, మానస సరోవర్ యాత్రకు వెళ్లారు. వీరిలో ఇప్పటికే 38 మంది సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నట్లు అధికా రులు చెబుతున్నారు. నేపాల్, చైనాల్లో మరో 19 మంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. మరో 11 మంది జాడ తెలియాల్సి ఉందన్నారు.

## ఇన్ఫోసిస్ ఉన్నతాధికారి గల్లంతు!

నేపాల్ వరదల్లో గల్లం తైన వారిలో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈవో లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఉన్నారని ఆ సంస్థ శనివారం వెల్లడిం చింది. వ్యక్తిగత పనిమీద నేపాల్ వెళ్లిన లక్ష్మీనాథ్ను సంప్రదించలేకపోతున్నామని తెలిపింది. ఆయన ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని, వారి కుటుం బానికి అండగా ఉంటామని పేర్కొంది. ఐబీఎం హెచ్సీఎల్, యాక్సెంచర్ వంటి ప్రముఖ కంపె నీల్లో పనిచేసిన లక్ష్మీనాథ్, ఇన్ఫోసిస్లో తొలుత గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్గా పనిచేశారు. ప్రస్తుతం అనుబంధ సంస్థ ఇనోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈ వోగా ఉన్నారు. ఇక నేపాల్ చైనా సరిహద్దుల్లోని గిరోంగ్ వద్ద గల్లంతైన ఈనా పొందేవనకు చెందిన 77 మంది ఆచూకీ ఇప్పటివరకు లభించ లేదు. ఆ బృందంలో భారత్ తోపాటు 19 దేశా చెందినవారు ఉ న్నారని, ఒక్కరి జాడ కూడా దొరక లేదని ఈశా ఫౌండేషన్ వెల్లడించింది.

# డీలిమిటేషన్పై ముమ్మర కసరత్తు

**సెప్టెంబర్ లో స్పెషల్ సెషన్**



**న్యూఢిల్లీ :** దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతి నిధ్యాన్ని గణనీయంగా పెంచే దిశ గా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్ర భుత్వం కీలక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెం బర్ మూడో వారంలో ప్రత్యేక పార్ల మెంట్ సమావేశాలు నిర్వహించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలి స్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కేవలం మహిళా రిజర్వేషన్ విల్లుకు సం బంధించిన అంశం మాత్రమే కాదని తెలుస్తోంది. రా బోయే ఎన్నికల రాజకీయాలను, నియోజకవర్గాలవున ర్విభజనను, పార్టీల అంతర్గత వ్యూహాలను ప్రభావితంచేసే కీలక పరిణామంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నా యి. మహిళా రిజర్వేషన్ అమలులో డీలిమిటేషన్ కీలక అంశంగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపడిన ఈ ప్రక్రియలో లోకసభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు కేటాయించే స్థానాలపై స్పష్టతను ఇవ్వాల్సిన అవుసరం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్కు సంబంధించిన బిల్లులను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. డీలిమిటేషన్ను 2011 జనాభా లెక్కల ఆధారంగా చేపట్టే ప్రతిపాదన, లోక్సభస్థానాల సంఖ్య పెరిగే అవకాశం వంటి అంశాలు కూడా ఈ విస్తృత రాజకీయ ప్రక్రియలో భాగంగా ఉ న్నాయి. ఇప్పుడు ప్రత్యేక సమావేశం నిర్వహించే ఆలోచన తెరపైకి రావడంతో ఈ అంశం మళ్లీ జాతీయ రాజకీయా ల కేంద్ర బిందువుగా మారింది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా మహిళా రిజర్వేషన్కు సంబం ధించిన రాజ్యాంగ సవరణలను వేగంగా పూర్తి చేయా లని మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే రాజ్యాంగ సవరణకు అవసరమైన ప్రత్యేక మెజారిటీని సమీకరించడం కేంద్రానికి ప్రదాన సవాలుగా మారింది. అందుకే ప్రతిపక్ష పార్టీలతో ముం దుగానే చర్చలు జరిపే అంశం కూడా పరిశీలనలో ఉన్న ట్లు సమాచారం. రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించిన నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన ప్రతి నిర్ణయం రాజకీయంగా అత్యంత సున్నితమైనదిగా మారుతుంది. దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య, ఎన్నికల్లో వారి ఓటింగ్ శాతం పెరుగుతున్న నేపథ్యంలో రాజకీ య పార్టీలు మహిళలను కీలక ఓటు బ్యాంకుగా చూస్తు న్నాయి. బీజేపీకి ఇది ప్రత్యేకంగా రాజకీయ ప్రయోజ నం కలిగించే అంశంగా మారే ఛాన్స్ ఉందని ప్రతిపక్షా లు భావిస్తున్నాయి. ఉజ్వల, జనధన్, గృహ నిర్మాణం, మరుగుదొడ్లు, ఉచిత రేషన్ వంటి పథకాల ద్వారా మహిళా ఓటర్లలో తనకు అనుకూలత పెరిగిందని బీజేపీ ప్రచారం చేస్తోంది. ఇప్పుడు రాజకీయ ప్రాతిని ధ్యంలో కూడా మహిళలకు పెద్దపీట వేస్తే పార్టీగా తన ను తాను నిలబెట్టుకునే అవకాశం బీజేపీకి లభిస్తున్నట్లు గా మారనుందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రతిప క్ష పార్టీలు ఈ అంశాన్ని తమ రాజకీయ అజెండాలో కీలకంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# ఉజ్బెకిస్తాన్లో ప్రధాని మోడీ

## ఎయిర్పోర్టులో మోడీకి ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడి స్వాగతం




**తాష్కెంట్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం తాష్కెంట్లోని యాంగి ఉజ్బెకిస్తాన్ ఉద్యానవనంలో పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ మాల సమర్పణ కార్యక్రమంలో ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ కూడా పాల్గొన్నారు. యాంగి ఉ జ్బెకిస్తాన్ ఉద్యానవనం ఉజ్బెకిస్తాన్లోని అతిపెద్ద ప్రజా ఉద్యానవనాల్లో ఒకటి. ఉజ్బెకిస్తాన్కు స్వాతంత్ర్యం సిద్ధించి 30 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా ఈ ఉద్యానవనం ఆగస్టు 31, 2021న ప్రారంభమైంది. అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన రెండు దేశాల పర్యటనలో మొదటి దశగా ఉజ్బెకి స్తాన్ రాజధాని తాష్కెంట్ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ మోడీని ఆత్మీయంగా స్వాగతించారు. ఇద్దరు నాయకులు స్నేహపూర్వకంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ పర్యటనలో ప్రధానమంత్రి ఉజ్బె కిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్ ప్రతినిధి స్థాయి చర్చలు జరపనున్నారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సమాచార సాంకేతిక అనుసంధానం, ఇంధ నం. విద్య. ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో సహకారాన్ని సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. బయలుదేరే సమయంలో ప్రధానమంత్రి మోదీ ఇటీవలి సంవత్సరాల్లో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. అధ్యక్షుడుమిర్జియోయేవ్తో వాణిజ్యం, పెట్టుబడులు, సమాచార సాంకేతిక అనుసంధానం, రక్షణ, ఇంధనం రంగాల్లో సహకారాన్ని మరింత లోతుగా చేయడంపై, అలాగే వికసి తభారత్, యాంగి ఉజ్బెకిస్తాన్ అనే ఉమ్మడి దృష్టిని ముందుకు తీసుకెళ్లడంపై చర్చలు జరుపుతామని ఆయన అన్నారు. బిష్కెక్ జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సులో టెర్రరిజంపై భారత్ విజను ఆమోదింపజేస్తామని తెలిపారు. తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరి యంటల్ స్టడీస్లోని శాస్త్రి స్మారకం, మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా తాను సంద ర్శించనున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు నిదర్శనం. ఇది ప్రధానమంత్రి మోడీకి ఉజ్బెకిస్తాన్కు నాలుగో పర్యటన. గతంలో 2015 లో, ఆ తర్వాత 2016, 2022లో షాంఘై సహకార సంస్థ సమావేశాలకు హాజరయ్యారు. న్యూఢిల్లీ–తాష్కెంట్ మధ్య ద్వైపాక్షిక, బహుపాక్షిక సహకారం స్థిరంగా విస్తరించింది. 2018లో అధ్యక్షుడు మిర్జియోయేవ్ భారత్లో పర్యటించారు. 2019లో వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సులో పాల్గొన్నారు. తాష్కెంట్ నుంచి కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సదీర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోడీ బిష్కెక్ వెళ్లి 26వ షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సంస్థకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరుగుతోంది.

## క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్చంద్కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. ప్రతి క్రీడాకారుడికి.. మీ అంకితభావం, అభిరుచి, పట్టుదల అందరికీ గర్వకారణం. తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రతిభావంతుడైన దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్కు నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. క్రీడలు అంటే కేవలం గెలవడం మాత్రమే కాదని నేనెప్పుడూ నమ్ముతా. కలలు కనడం, కష్టపడటం, ఎదురుదెబ్బలను తట్టుకొని ముందుకు సాగడం నేర్పిస్తాయి. జాతీయ క్రీడాదినోత్సవం నాడు యువతను మరింత ఎక్కువగా గేమ్స్ ఆడేలా ప్రోత్సహిద్దాం క్రికెటర్ శిఖర్ ధావన్ అన్నారు.

# ఉత్తరాఖండ్ 'శుద్ధీకరణ' ఘటనపై కఠిన చర్యలు

## వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు.. మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** ఉత్తరాఖండ్ 'శుద్ధీకరణ' ఘటనను లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. భారతీయ జనతాపార్టీ, ఆర్ఎస్ఎస్లపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో అస్పృశ్యతను చట్టబద్ధంగా నిషేధించారని, మల్లికార్జున ఖర్గే దళితుడనే కారణంతో ఇలా మైదానాన్ని శుద్ధి చేయడం ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని రాహుల్ పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఇందిరా భవన్లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'శుద్ధీకరణ' సమాజంలో ఇంకా బతికే ఉన్న అంటరానితనానికి మరో పేరని ఆయన వ్యాఖ్యానించారు. శుద్ధీకరణ పూజను నిర్వహించిన వారిపై, దీనికి మద్దతు ఇచ్చిన ఉత్తరాఖండ్ స్థానిక బీజేపీ నేతలపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులు సమాజంలో ఎదగడం, గౌరవంగా బతకడం బీజేపీ, ఆర్ఎస్ఎస్కు ఇష్టం లేదని, ఈ ఘటన వారి కులవివక్ష భావజాలాన్ని స్పష్టం చేస్తోందని మండిపడ్డారు. ఆగస్టు 8వ తేదీన హల్ద్వానీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఖర్గే ర్యాలీ ముగిసిన రెండు రోజుల తర్వాత 'శ్రీరామ్ సేన' అనే స్థానిక సంస్థ ఆ మైదానంలో గంగాజలం చల్లి, హవనం (పూజ) నిర్వహించి మైదానాన్ని 'శుద్ధి' చేసింది. దీంతో వివాదం మొదలైంది.

# ఢిల్లీలో పెరిగిన సిఎన్జి ధరలు

## కిలోపై రూ.3.89 చొప్పున పెంపు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో సీఎన్జీ ధరలు మరోసారి పెరిగాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచి కిలో సీఎన్జీపై రూ. 3.89 చొప్పున పెంచుతున్నట్లు నగర గ్యాస్ పంపిణీ సంస్థ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ ప్రకటించింది. దీంతో ఢిల్లీలో ప్రస్తుతం కిలో సీఎన్జీ ధర రూ. 86.98కి చేరుకుంది. అలాగే, నోయిడాలో రూ. 95.59, ఘాజియాబాద్లో రూ. 95.59, గురుగ్రామ్లో రూ. 92.01, మీరట్లో రూ. 95.47, ముజఫర్నగర్లో రూ. 95.47, షామ్లీలో రూ. 95.47కు ధరలు చేరుకున్నాయి.

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్లో ఎల్ఎన్జీ ధరలు భారీగా పెరగడం తాజా ధరల పెంపునకు ప్రధాన కారణమని ఐజీఎల్ వెల్లడించింది. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన తర్వాత సీఎన్జీ ధరలు పెరగడం ఇది ఐదోసారి. మే 15 నుంచి ఇప్పటివరకు నాలుగు విడతల్లో ధరలు పెరిగాయి. తాజా పెంపుతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వేలాది మంది సీఎన్జీ వాహనదారులపై అదనపు భారం పడనుంది. సీఎన్జీతో నడిచే ప్రైవేటు కార్లు, ట్యాక్సీలు, ఆటోలు, వాణిజ్య వాహనాల నిర్వహణ వ్యయం పెరగనుంది. దీంతో ఈ భారం చివరికి ప్రయాణికులపై పడనుంది. అంతర్జాతీయంగా ఎల్ఎన్జీ ధరలు సంక్షోభానికి ముందు స్థాయితో పోలిస్తే దాదాపు రెట్టింపయ్యాయని ఐజీఎల్ తెలిపింది. సీఎన్జీ సరఫరాకు అవసరమైన సహజ వాయువులో గణనీయమైన భాగాన్ని దిగుమతి చేసుకున్న ఎల్ఎన్జీ ద్వారానే సమకూర్చుకుంటున్నామని పేర్కొంది. హోర్ముజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్జీ కార్గో రవాణాకు అంతరాయం ఏర్పడటంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని వివరించింది. అలాగే, శీతాకాలం సమీపిస్తుండటంతో యూరప్ దేశాలు సహజ వాయువు నిల్వలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పింది. దీంతో ఎల్ఎన్జీ ధరలకు రెక్కలొచ్చి సీఎన్జీ సరఫరా వ్యయం గణనీయంగా పెరిగిందని పేర్కొంది. ఈ కారణంగానే రేట్లు పెంచాల్సిన పరిస్థితి నెలకొందని ఐజీఎల్ వెల్లడించింది.

# జపాన్ ఆసియా క్రీడలకు వసతి కష్టాలు




### క్రూయిజ్ షిప్‌లో అథ్లెట్లు, బేస్‌బాల్ గ్రౌండ్‌లో క్రికెట్!

వచ్చే నెలలో జపాన్‌లోని నగోయా-ఐచి వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడలను నిర్వహణ లోపాలు, వసతి సంక్షోభం చుట్టుముట్టాయి. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఈ క్రీడలకు అంచనాలకు మించి క్రీడాకారులు, అధికారులు హాజరవుతుండటంతో నిర్వాహకులు చేతులెత్తేశారు. కొత్తగా ఈ జాబితాలో చేరిన వారు తమ వసతి ఏర్పాట్లను సొంతంగా చేసుకోవాలని స్పష్టం చేయడం తీవ్ర గందరగోళానికి దారితీసింది.

### అంచనాలు తలకిందులు.. బడ్జెట్ లేదు

వాస్తవానికి ఈ క్రీడలకు అథ్లెట్లు, అధికారులు కలిపి 15,000 మంది ప్రతినిధులు హాజరవుతారని తొలుత అంచనా వేశారు. అయితే, క్రీడల జాబితాలో టెక్‌బాల్, పాడెల్ వంటి కొత్త క్రీడలను చేర్చడంతో ఈ సంఖ్య 17,000 (11,000 మంది అథ్లెట్లు, 6,000 మంది అధికారులు)కు పెరిగింది. పెరిగిన సంఖ్యకు అనుగుణంగా వసతి కల్పించడం తమ వల్ల కాదని ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు హిడెకి ఒమురా స్పష్టం చేశారు. "మా ఆతిథ్య ఒప్పందం 15,000 మందికి మాత్రమే జరిగింది. అంతకు మించి ఒక్క రూపాయి కూడా అదనపు బడ్జెట్ కేటాయించలేదు. వారికి బస కల్పించడానికి ఇక్కడ స్థలమే లేదు. ఒకవేళ వారు రావాలనుకుంటే, వారి ఏర్పాట్లు వారే చేసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు. నగోయా మేయర్ ఇచిరో హిరోసావా కూడా తక్కువ బడ్జెట్ కారణంగా పెరిగిన సంఖ్యకు వసతి కల్పించడం కష్టమని అంగీకరించారు. దీంతో చేసేది లేక ఆసియా ఒలింపిక్ కౌన్సిల్‌ను సంప్రదించి, క్రీడాకారుల సంఖ్యను తగ్గించాలని నిర్వాహకులు కోరినట్లు సమాచారం.

### గేమ్స్ విలేజ్ బదులు క్రూయిజ్ షిప్

ఒలింపిక్స్ తరహాలో ఈ క్రీడలకు సంప్రదాయ అథ్లెట్ల గ్రామ (గేమ్స్ విలేజ్)ను ఏర్పాటు చేయడం లేదు. దీనికి బదులుగా హోటళ్లు, ఓడరేవులో నిలిపి ఉంచిన భారీ క్రూయిజ్ షిప్, తాత్కాలిక కంటైనర్ తరహా గదులను వినియోగిస్తున్నారు. సుమారు 4000 నుంచి 5000 మంది క్రీడాకారులకు ఆ ప్రాంతంలో నిలిపి ఉంచిన ఒక ఇటాలియన్ క్రూయిజ్ షిప్‌లో బస ఏర్పాటు చేయనున్నారు. మరో 2,000 మంది తాత్కాలిక వసతి గృహాల్లో ఉంటారు. మిగిలిన వారు హోటళ్లలో బస చేస్తారు. స్విమ్మింగ్, డైవింగ్, ఈక్వెస్ట్రియన్ వంటి కొన్ని పోటీలను నగోయా వెలుపల టోక్యోలో నిర్వహిస్తుండటం గమనార్హం.

### క్రికెట్ జట్లకు అదనపు కష్టాలు

ఈ వసతి సమస్యలతో పాటు, క్రికెట్ జట్లు మరిన్ని తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. భారత్, పాకిస్థాన్ వంటి మేటి జట్లు తలపడనున్న ఈ పోటీలను కొరోగి స్పోర్ట్స్ పార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఇది వాస్తవానికి ఒక బేస్‌బాల్ మైదానం. దీన్ని క్రికెట్ కోసం మార్చినా, మైదానం మధ్యలో ఇప్పటికీ బేస్‌బాల్‌కు సంబంధించిన "పిచర్స్ మౌండ్" ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పిచ్‌ను కూడా ఇటీవలే వేశారు. దీనిపై ఇప్పటివరకు పెద్దగా మ్యాచ్‌లు ఆడలేదు. మైదానంలో సరైన డ్రెస్సింగ్ రూమ్‌లు కూడా లేవని తెలుస్తోంది. పిచ్ నాణ్యత ఆందోళనకరంగా ఉందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వర్గాలు ఎన్డీటీవీకి తెలిపాయి. త్వరలోనే ఏసీసీ ప్రతినిధి బృందం ఈ వేదికను పరిశీలించనుంది. ఇక, క్రికెటర్ల వసతి సమస్య మరింత తీవ్రంగా ఉంది. వారికి కేటాయించిన గదులు మైదానానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ గదులు చాలా చిన్నవిగా ఉండటంతో ఆటగాళ్లు తీవ్ర అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. "గదులు చాలా చిన్నవిగా ఉన్నాయి. ఒక ఆటగాడు తన కిట్‌బ్యాగ్ తెరిస్తే, గదిలో నిలబడటానికి కూడా ఖాళీ ఉండదు. ఇది నిజంగా పెద్ద సమస్య. దీనికి పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నాం" అని బీసీసీఐకి చెందిన ఒక అధికారి 'ఎన్డీటీవీ'తో తన ఆందోళనను పంచుకున్నారు.

# ఇతరులతో పోల్చుకోవద్దు.. సెలక్టర్లే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారు

### సూర్యకుమార్ యాదవ్




జాతీయ జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్న యువ క్రికెటర్లకు భారత మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక సందేశం ఇచ్చాడు. ఓపిక కోల్పోకుండా పరుగులు చేస్తూ ఉండాలని, తమ సన్నద్ధతపై నమ్మకం ఉంచాలని సూచించాడు. నిలకడగా రాణిస్తే సెలక్టర్లే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారని, మీ బ్యాటే అన్నింటికీ సమాధానం చెబుతుందని భరోసా ఇచ్చాడు. ఎన్నో ఏళ్ల పాటు దేశవాళీ క్రికెట్‌లో శ్రమించి, ఆలస్యంగా భారత జట్టులోకి వచ్చి అగ్రశ్రేణి బ్యాటర్‌గా ఎదిగిన తన అనుభవాన్ని సూర్య యువతతో పంచుకున్నాడు. ఒక యువ క్రికెటర్ ప్రయాణంలో ఓపిక ఎంత ముఖ్యమో వివరిస్తూ, 'ఐఏఎన్ఎస్'తో సూర్యకుమార్ మాట్లాడాడు. "ప్రతి ఒక్కరి కథ వేరు, ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నం. అందుకే యువ క్రికెటర్లు ఇతరులతో తమను తాము పోల్చుకోవద్దని నేను చెబుతాను. నేను కూడా ఏళ్ల తరబడి ఏజ్-గ్రూప్, దేశవాళీ క్రికెట్ ఆడాను. కిట్ బ్యాగ్‌తో బస్సులు, రైళ్లలో ఎన్నో ప్రయాణాలు చేశాను. నా అవకాశం కోసం ఓపికగా ఎదురుచూశాను" అని తెలిపాడు. భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్లపై ఉండే తీవ్రమైన ఒత్తిడిని సూర్యకుమార్ ప్రస్తావించాడు. "మన దేశంలో 21 లేదా 25 ఏళ్లకల్లా జట్టులో చోటు దక్కకపోతే కెరీర్ ముగిసిపోయినట్లేనని, మరో మార్గం చూసుకోవాలని చాలామంది భావిస్తారు. కానీ, నా దృష్టిలో వయసు అనేది గడువు కాదు, మీ సన్నద్ధతే అసలైన గడువు" అని పేర్కొన్నాడు. ఎవరూ గమనించనప్పుడు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంపైనే దృష్టి పెట్టాలని, కఠోర సాధనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపవద్దని సూచించాడు. సెలక్టర్ల దృష్టిని ఆకర్షించడానికి ప్రదర్శనలే అత్యంత శక్తిమంతమైన మార్గమని సూర్యకుమార్ అభిప్రాయపడ్డాడు. "క్రికెట్ పరంగా చెప్పాలంటే, మీరు పరుగులు చేస్తూ ఉంటే, మీ బ్యాటే సమాధానం చెబుతుంది. సెలక్టర్లు కచ్చితంగా మిమ్మల్ని గుర్తిస్తారు. మీరు ఉండాల్సిన సరైన స్థానానికి చేరుకుంటారు" అని భరోసా ఇచ్చాడు. తోటి ఆటగాళ్లతో పోల్చుకుని ఆందోళన చెందే యువతకు సూర్యకుమార్ మాటలు స్ఫూర్తినిస్తున్నాయి. కలకు గడువు తేదీ ఉండదని, నిబద్ధతతో సిద్ధమైతే విజయం తప్పక వరిస్తుందని సూర్య తన కెరీర్ ద్వారా నిరూపించాడు.



# అశ్విన్ ఆల్-టైమ్ గ్రేట్స్..

## సచిన్‌కు అగ్రస్థానం, ఆసక్తికర ఎంపికలు

భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే చర్చపై మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను భారత ఆల్ టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్‌గా అభివర్ణించాడు. అయితే, ఈ ఎంపిక ప్రక్రియలో విరాట్ కోహ్లీ కంటే జస్ప్రీత్ బుమ్రాకు అశ్విన్ ప్రాధాన్యమివ్వడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఒక క్రీడా వెబ్‌సైట్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, అశ్విన్ పలువురు దిగ్గజ క్రీడాకారుల మధ్య ఒకరిని ఎంచుకోవాల్సి వచ్చింది. క్వార్టర్ ఫైనల్స్ తరహా పోరులో కోహ్లీ, బుమ్రా మధ్య ఎవరిని ఎంచుకుంటారని అడగ్గా, అశ్విన్ బుమ్రా వైపు మొగ్గు చూపాడు. "టెస్టు క్రికెట్‌లో కోహ్లీ ఒక లెజెండ్, అందులో సందేహం లేదు. కానీ నేను జస్ప్రీత్ బుమ్రానే ఎంచుకుంటాను" అని తెలిపాడు. బౌలర్‌గా తనకున్న పక్షపాతం కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండవచ్చని సరదాగా వ్యాఖ్యానించాడు. ఇదే క్రమంలో ఎంఎస్ ధోనీ కంటే వీరేంద్ర సెహ్వాగ్‌ను, అనిల్ కుంబ్లే కంటే బుమ్రాను అశ్విన్ ఎంచుకున్నాడు. అనంతరం జరిగిన సెమీ ఫైనల్స్ రౌండ్‌లో బుమ్రాపై దిగ్గజ ఆల్ రౌండర్ కపిల్ దేవ్‌కు ఓటేశాడు. 1983 ప్రపంచకప్ విజయంలో కపిల్ దేవ్ పోషించిన పాత్రను, ఆయన ఆల్ రౌండ్ ప్రతిభను అశ్విన్ కొనియాడాడు. ఇక ఫైనల్‌లో కపిల్ దేవ్‌ను కాదని, సచిన్ టెండూల్కర్‌ను భారత అత్యుత్తమ క్రికెటర్‌గా ప్రకటించాడు. "చివరిగా వ్యక్తిగత ఇష్టాయిష్టాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే, నేను సచిన్‌నే ఎంచుకుంటాను" అని అశ్విన్ స్పష్టం చేశాడు.

# దక్షిణాఫ్రికాకు షాకిచ్చిన పసికూన నమీబియా



విండ్‌హోక్‌లోని నమీబియా క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టీ20 ట్రై-నేషన్ సిరీస్ ఆరంభ మ్యాచ్‌లో పసికూన నమీబియా సంచలనం సృష్టించింది. పటిష్ఠమైన దక్షిణాఫ్రికా జట్టుపై 18 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీ జట్టును 145/9 స్కోరుకే కట్టడి చేసి ఈ సిరీస్‌లో బోణీ కొట్టింది. ఈ గెలుపుతో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 మ్యాచ్‌లలో నమీబియా తమ 2-0 ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. నమీబియా విజయంలో బౌలర్లు రూబెన్ ట్రంపెల్‌మన్, జేజే స్మిత్ కీలక పాత్ర పోషించి చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బ్యోర్న్ ఫోర్టుయిన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, నమీబియా ఓపెనర్లు లూరెన్ స్టీన్‌క్యాంప్, జాన్ ఫ్రైలింక్ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు కేవలం 9.4 ఓవర్లలోనే 84 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. స్టీన్‌క్యాంప్ 41 పరుగుల వద్ద ఔటవ్వగా, ఫ్రైలింక్ 60 పరుగులతో రాణించాడు. ఆ తర్వాత కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ (19), అలెగ్జాండర్ బుసింగ్-వోల్‌షెంక్ (13), ట్రంపెల్‌మన్ (12) చేసిన చిన్నపాటి పరుగులు జట్టు స్కోరును 163/9కి చేర్చడంలో తోడ్పడ్డాయి. లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా ఆరంభంలోనే తడబడింది. ఓపెనర్లు జోర్డాన్ హెర్మన్ (7), లువాన్-డ్రే ప్రిటోరియస్ (9) తొలి నాలుగు ఓవర్లలోనే పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన డేవిడ్ బ్రెవిస్ 75 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అయితే, మరో ఎండ్‌లో వికెట్లు పడుతూనే ఉండటంతో దక్షిణాఫ్రికా 86 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత బ్రెవిస్‌కు జత కలిసిన డువాన్ జాన్సెన్ 47 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టులో ఆశలు రేపాడు. చివరి 13 బంతుల్లో 31 పరుగులు అవసరమైన దశలో బ్రెవిస్‌ను ట్రంపెల్‌మన్ ఔట్ చేయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. చివరి ఓవర్‌లో కెప్టెన్ ఎరాస్మస్ కేవలం మూడు పరుగులే ఇచ్చి ఫోర్టుయిన్‌ను ఔట్ చేశాడు. ఆఖరి ఓవర్ తొలి రెండు బంతులకు జాన్సెన్ (25 నాటౌట్) ఎనిమిది పరుగులు చేసి ఉత్కంఠ రేపినా, స్మిత్ మిగిలిన బ్యాటర్లను ఔట్ చేసి నమీబియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దక్షిణాఫ్రికా నేడు జింబాబ్వేతో తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది.

# గిలిగింతలు పెడుతున్న శ్రద్ధాదాస్!

సందర్భం ఏదైనా సరే ట్రెండ్ కి తగ్గట్టుగా రెడీ అవుతూ అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో శ్రద్ధా దాసు మొదటి స్థానంలో ఉంటుంది.అందం, అభినయంతో నటనతో ఆకట్టుకుంటూ గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తోంది ఈ ముద్దుగుమ్మ.. ఇకపోతే తాజాగా రాఖీ సెలబ్రేషన్స్ లో భాగంగా చీరకట్టులో కనిపించే అభిమానులను మెస్మరైజ్ చేసింది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే శ్రద్ధాదాస్ తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. శారీ సీజన్ అంటూ ఆడియన్స్ ముందుకు వచ్చిన ఈమె డీప్ వీ నెక్ కలిగిన స్లీవ్ లెస్ ప్లెయిన్ బ్లౌజ్ ధరించింది. దీనికి కాంబినేషన్ లో సింపుల్ డిజైన్ తో బ్లాక్ మెరూన్ లైట్ క్రీం కలర్ మిక్స్ లలో డిజైన్ చేసిన శారీ ధరించింది. ఇక ఈ శారీతో తన అందాన్ని రెట్టింపు చేసుకుంది శ్రద్ధా దాస్. నడుము వయ్యారాలతో ఫోటోలకు ఫోజులిచ్చిన తీరుకు అభిమానులు ఫిదా అవుతున్నారు. తాజాగా శ్రద్ధా దాసు తన సోదరుడికి రాఖీ కట్టి మరీ రాఖీ సెలబ్రేషన్స్ జరుపుకుంది. మొత్తానికి అయితే ఈ ముద్దుగుమ్మ ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు రెడ్ ఫైర్ ఎమోజీలతో పాటు లవ్ ఎమోజీలను షేర్ చేస్తూ తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.



## నాగార్జున వందో సినిమా

# కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్-టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ తో తెలియజేశారు.




# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్‌కు రెడీ



మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్-ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷-రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ూజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల



టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342